# అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ చిన్న తరహా పరిశ్రమలలో ఉపాధి అవకాశాలు

- నిరుద్యోగ యువతపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి
యువతి యువకులు గ్రామాల్లోని అందరికీ అవగాహన కల్పించాలి
- పారిశ్రామికవేత్తలు సంబంధిత బ్యాంకర్లు సానుకూలంగా ఉన్నారు
తెలంగాణ చిన్న మధ్యతరహా పరిశ్రమల ఏర్పాటులో వనపర్తి నియోజకవర్గం ముందుండాలి
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి





వనపర్తి నవంబర్ 01(వుదయం ప్రతినిధి):తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో దృష్టి సారించిందని, ఈ క్రమంలోనే చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటుకు, ప్రైవేటు పరిశ్రమంలో ఉపాధి కల్పన కోసం ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు అవగాహన శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేసిన చేస్తుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శనివారం వనపర్తి పట్టణంలోని ఆర్ జీగార్డెన్లో ఏర్పాటు చేసిన చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటు మరియు ఉపాధి అవకాశాల ఏర్పాటు అవగాహన, శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉన్నత విద్య, సాంకేతిక విద్యలలో ఎంతో ప్రావీణ్యం ఉండి, సరైన ప్రోత్సాహం లేక వెనకబడి పోయే నిరుద్యోగ యువతి యువకులకు స్వయం ఉపాధి, చిన్న మధ్యతర పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేందుకు పలువురు పారిశ్రామికవేత్తలు సంబంధిత బ్యాంకర్లు సానుకూలంగా ఉన్నారని వారు కల్పించే ఈ అవకాశాన్ని యువకులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. వనపర్తి నియోజకవర్గం నుంచి ఈ కార్యక్రమానికి హాజరైన యువతి యువకులు గ్రామాల్లోని అందరికీ అవగాహన కల్పించాలని అవసరమైతే మరో వారం రోజుల్లో మరో కార్యక్రమం నిర్వహించుకుందామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తెలంగాణ చిన్న మధ్యతరహా పరిశ్రమల ఏర్పాటులో వనపర్తి నియోజకవర్గం ముందుండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి కార్యక్రమ నిర్వాహకులు అవార్డు ఏజెన్సీ సభ్యులు, పారిశ్రామికవేత్తలు, పలు బ్యాంకుల మేనేజర్లు, చీఫ్ మేనేజర్లు, అధికారులు వనపర్తి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు బి.వెంకటేశ్వర్లు బ్రహ్మం చారి, లక్ష్మీ, రవి యాదవ్, సుమిత్ర, యాదగిరి, టీపీసీసీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, ఓబిసి పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ, సీనియర్ నాయకులు రామ్ రెడ్డి, రేవల్లి మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ రామచందర్, గోపాల్పేట్ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్, రఘు యాదవ్, ఈ శ్రీనివాసులు, అస్లాం, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువతి యువకులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కమిషన్ మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యేలు, జిల్లా అధ్యక్షురాలు



హనుమకొండ, నవంబర్ 02(వుదయం జిల్లా ప్రతినిధి) : స్థానిక సంస్థల రిజర్వేషన్ల దామాషా (కుల గణన )పై ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా శనివారం నిర్వహించే సమీక్షా సమావేశానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్,రంగు బాల లక్ష్మి హరిత కాకతీయ వద్ద పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు కేఆర్ నాగరాజు, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు , ఈ వి శ్రీనివాస్ రావు ,అనిల్,బొమ్మనాపెల్లి,అశోక్ రెడ్డి ,కార్పొరేటర్ సయ్యద్ విజయ రాజాలి, జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షులు బంక సరళ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్,అంబేద్కర్ రాజు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

**ఎస్సీలకు 24, ఎస్టీలకు 14 శాతం రిజర్వేషన్లు పెంచాలి**
**అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షుడు తొగరు రాజు**
**ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులకు వినతిపత్రం అందజేత**



లక్షెట్టిపేట నవంబర్ 2: (వుదయం ప్రతినిధి):తెలంగాణాలో కులగణన చేయడం చాలా అభినందనీయమని, బీసీలకు 42, ఎస్సీలకు 24, ఎస్టీలకు 14 శాతం రిజర్వేషన్లు పెంచాలని అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు తొగరు రాజు కోరారు. శనివారం మంచిర్యాల పట్టణంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్లో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేకు ముఖ్య అతిథులుగా వచ్చిన ఎమ్మెల్యే పీఎస్ఆర్, డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖలకు అంబేద్కర్ యువజన సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. అత్యధికంగా దళితులు, గిరిజనులు, ఆర్థికంగా, రాజకీయంగా, సామజిక రంగాల్లో వెనక బడ్డారని, వారికి న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు భైరం లింగన్న, మాజీ మండల అధ్యక్షులు దొంత నర్సయ్య, ఏఎంసీ చైర్మన్ దాసరి ప్రేమ్ చంద్ దమ్మ నారాయణ, పెండెం సత్తన్న, వేల్పుల ప్రేమ్ సాగర్, ప్రధాన కార్యదర్శి అల్లంపల్లి రమేష్, చాతరాజు రాజేష్, చాతరాజు శివ, గంధం సందీప్, నీరటి మొగిలి, చెన్న కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# వీక్లీ పరేడ్ వల్ల సిబ్బందికి, ఫిజికల్ ఫిట్నెస్

- జిల్లాలో ఉన్న పోలీసు సిబ్బంది హోంగార్డు సిబ్బందికి పరేడ్ నిర్వహించి క్షేత్రస్థాయిలో ఉన్న వారి సమస్యలు అడిగి జిల్లా ఎస్పీ
యూనిఫామ్ వేసుకున్న ప్రతి ఒక్కరికి క్రమశిక్షణ చాలా ముఖ్యం
హోంగార్డు నుండి ఉన్నతాధికారి వరకు అందరం ఒక కుటుంబ సభ్యులము
మన కుటుంబం పోలీసు కుటుంబం
- హోం గార్డ్సఆఫీసర్స్ పోలీసు శాఖలో అంతర్గత భాగమే
హోంగార్డుల సంక్షేమానికి ఎల్లావేళలా కృషి చేస్తాం
- వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్





వనపర్తి నవంబర్ 01(వుదయం ప్రతినిధి):శనివారం వనపర్తి జిల్లా నూతన పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో జిల్లాలోని, ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్,హోం గార్డ్ సిబ్బందికి వీక్లీ పరేడ్ నిర్వహించడం జరిగింది. ఈ పరేడ్ కి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ హాజరై గౌరవ వందనం స్వీకరించి అనంతరం సిబ్బంది ప్రదర్శించిన ఆర్మ్స్ డ్రిల్, స్క్వాడ్ డ్రిల్, సిబ్బంది ప్రదర్శనని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వీక్లీ పరేడ్ వల్ల సిబ్బందికి, ఫిజికల్ ఫిట్నెస్ తో పాటు సమయం దొరికినప్పుడు సిబ్బంది అధికారులు వ్యాయామం చేయడం అనేది చాలా ముఖ్యంమని, మంచిశక్తి సామర్థ్యాలతో ఎలాంటి అనారోగ్యానికి గురికాకుండా విదులు నిర్వహించడానికి మంచి అవకాశం ఉంటుంది. ఫిట్ నెస్ ను అనునిత్యం కాపాడుకోవాలన్నారు. ఇతర సమస్యలు ఏమన్నా ఉంటే పై ఆఫీసర్లకు చెప్పుకునే వీలుంటుందని, చెడు అలవాట్లకు లోనుకాకూడదన్నారు. పోలీసులు మంచి జీవన విధానాన్ని అవలంబించాలన్నారు. అధికారుల యొక్క ప్రవర్తన, వారి వల్ల ఎలాంటి సమస్య ఉన్న చెప్పవచ్చు అన్నారు.క్రమశిక్షణతో డ్యూటీలను నిర్వర్తించాలని వనపర్తి జిల్లాకి , తెలంగాణ పోలిస్ శాఖకి మంచిపేరు తీసుకురావాలన్నారు. సిబ్బంది క్రమశిక్షణతో, మంచిప్రవర్తనతో విదులు నిర్వర్తించినప్పుడు అదికారులు తమ వెంట ఉంటామన్నారు. సిబ్బందికి చేయవలసిన విధులు,చేయకూడని పనుల గురించి పలు సూచనలు చేయడం జరిగింది. ఏదైనా వ్యక్తి గత సమస్యలు ఉన్న, డ్యూటీల వద్ద సమస్య ఉన్న, ఆరోగ్య సమస్య ఉన్న ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావలన్నారు. చెడు వ్యసనాలకు, చెడు స్నేహాలకు అలవాటు పడి, విధులలో నిర్లక్ష్యం వహించి, పోలీస్ శాఖ ప్రతిష్టకి భంగం కలిగించే విధంగా ప్రవర్తించరాదని. రెగ్యులర్ గా హెల్త్ చెక్ అప్స్ చేయించుకోవాలన్నారు. వ్యాయామాన్ని నిత్య జీవితంలోనూ భాగం చేసుకోవాలన్నారు. ఎస్పీ హోంగార్డ్ ఆఫీసర్స్ గురించి మాట్లాడుతూ హోంగార్డ్ సిబ్బందికి యూనిఫామ్ అలవెన్స్ త్వరలో అందజేశాల చూస్తమని తెలిపారు.రైన్ కోట్స్ హెల్త్ కార్డు, గురించి పై అధికారులకు ప్రపోజల్స్ పంపించడం జరిగిందన్నారు. త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరికి హెల్త్ ప్రొఫైల్ తయారు చేయడం జరుగుతుందన్నారు.

హోంగార్డు సిబ్బందికి విధి నిర్వహణలో కానీ వ్యక్తిగతంగా కానీ ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తెలపాలని సూచించారు. సమస్యల పరిష్కారానికి ముందుంటామన్నారు. యూనిఫాం సర్వీస్ డెలివరీలో అందరూ సమానమని అందరం ఒకే కుటుంబ సభ్యులకు సంబంధించిన వారిమని తెలిపారు, క్రమశిక్షణ తప్పిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు, ప్రతి శనివారం పెరేడ్ నిర్వహించినప్పుడు మీ సమస్యలు ఉంటే సంబంధిత అధికారులకు వెంటనే తెలపాలని సూచించారు. హోంగార్డ్స్ ఆఫీసర్స్ పోలీసు శాఖలో అంతర్గత భాగమని, పోలీసులతో పాటే నిరంతరం తమ సేవలను అందిస్తున్నారని, ప్రతి పోలీస్ స్టేషన్ లో పోలీసు సిబ్బందితో బాటు విధులు నిర్వహిస్తున్నారని, క్లిష్ట పరిస్థితులలో కూడా వివిధ బందోబస్తు విధుల్లో చాలా సమర్థవంతంగా విధులు నిర్వహించారని, ఇక ముందు కూడా ఇదే అదే స్ఫూర్తి కొనసాగించాలని సూచించారు.

క్రమశిక్షణతో విధులు నిర్వహించే వారిని గుర్తించి రివార్డులు అవార్డులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ పరేడ్ కార్యక్రమంలో సాయుధ దళాల అదనపు ఎస్పీ వీరారెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, అప్పలనాయుడు, సాయుధ దళ పోలీస్ సిబ్బంది, హోమ్ గార్డ్స్, ఆఫీసర్లు పాల్గొన్నారు.

# మోటకొండూర్ పి హెచ్ సి లో స్పెషలిస్ట్ వైద్యుల సేవలు ప్రారంభించిన - డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ శిల్పిని

యాదాద్రి భువనగిరి / మోటకొండూరు : అక్టోబర్ వుదయం ప్రతినిధి : మండల కేంద్రంలోనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 12 స్పెషలిస్ట్ అవుట్ పేషెంట్ సేవలను డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శిల్పిని శనివారం ప్రారంభించారు. డాక్టర్ శ్రీనివాస్ జనరల్ మెడిసిన్ ఔట్ పేషెంట్ సేవలు సివిల్ సర్జన్ భువనగిరి చేత ఓపి సేవలు మండల ప్రజలకు అందించినారు. ఆనంతరం డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శిల్పిని మాట్లాడుతూ... ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రతి వారము 3-4 రోజులు స్పెషలిస్ట్ డాక్టర్ల సేవలు అందుబాటులో ఉంటాయని మండల ప్రజలు ఈ సేవలను ఉపయోగించుకోవాలని ఆమె కోరారు. శనివారం 80 మందికి పరీక్షించి మందులను అందజేశామని డాక్టర్ విజయ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాధికారి,
సూపర్వైజర్ స్టాప్ ఇతర ఆరోగ్య వైద్య సిబ్బంది, ఆశాలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పేరులోనే ప్రకృతి వనం వెళ్లి చూస్తే వికృత రూపం

**పట్టించుకోని పంచాయతీ అధికారులు పాడైపోతున్న ప్రకృతి వనాలులి**
**పంచాయతీ సెక్రటరీ పర్యవేక్షణ ఎక్కడ?**
**లక్షల రూపాయల ప్రజల సొమ్ము వృధా**

భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 02 (వుదయం ప్రతినిధి)చుంచుపల్లి మండల పరిధిలో గల గౌతమ్ పూర్ లో సీటు పల్లె ప్రకృతి వనం నీరు లేక చెట్లు ఎండిపోయి పిచ్చి మొక్కలతో దర్శనమిస్తున్నాయి. అటువైపు వెళ్లి చూసే నాధుడే కరువయ్యాడు గేట్లు కూడా వేయకుండా వదిలేశారు. ప్రజల కోసం గ్రామాల్లో ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పించేందుకు ఏర్పాటు చేసిన పల్లెప్రకృతి వనాల్లో అడుగుపెట్టే వీలే లేకుండా మారింది. గత రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రకృతి వనాల వైపు పంచాయతీ అధికారులు కన్నెత్తయిన చూడడం లేదు. దీంతో పిచ్చిమొక్కలు, ముళ్లపొదల్లోనే పల్లె ప్రకృతి వనాలు కనిపిస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా పల్లె ప్రకృతి వనాలను తీర్చిదిద్దేందుకు కోట్ల రూపాయలను ఖర్చు చేసినా.. ప్రయోజనం కనిపించడం లేదు. అప్పట్లో పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేసేందుకు ఎంతో హడావుడి చేసిన అధికారులు.. వాటి నిర్వహణపై దృష్టి సారించకపోవడంతో నిరుపయోగంగా మారాయి. ప్రభుత్వ ఆదేశాలతో హడావుడిగా ప్రారంభించి వదిలేయడంతో కోట్ల రూపాయల నిధులు నేల పాలయ్యాయి. జిల్లావ్యాప్తంగా కొన్ని పంచాయితీల్లో మినహా



ఎక్కడా పార్కుల నిర్వహణ సక్రమంగా జరుగడం లేదని తెలుస్తుంది. ప్రకృతి వనాల నిర్వహణకు వాటర్ ట్యాంక్, మల్టీపర్పస్ వర్కర్లను నియమించినా.. ఎవరూ పట్టించుకోవడమే లేదు. రాజుల పైసలు రాళ్లపాలు అన్నట్లుగా జిల్లాలో పల్లె ప్రకృతి వనాల తీరు కనిపిస్తోంది. అధికారులు కూడా కార్యాలయాలకే పరిమితమై క్షేత్రస్థాయి పర్యవేక్షణను పూర్తిగా మరిచిపోవడంతో గ్రామాల్లో పంచాయతీ పాలన పట్టుతప్పుతోంది. పల్లె ప్రకృతి వనాలు, డంపింగ్ యార్డులు, శ్మశాన వాటికల నిర్వహణ.. ఇలా ఏ ఒక్క ప్రభుత్వ పథకాన్ని సక్రమంగా నిర్వహించిన దాఖలాలు లేవు. ఏదో నిర్మించడం.. గాలికి వదిలేయడంతో పల్లెల్లో ప్రభుత్వ పథకాలన్నీ మరుగున పడిపోతున్నాయి.పట్టణాల మాదిరిగానే పల్లెల్లో ఆహ్లాదకర వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం పల్లె ప్రకృతి వనాలను నిర్మించినా.. వాటిపై పట్టింపే లేకుండా పోయింది. ఎక్కడా ఆహ్లాదం, పచ్చదనం కనిపించడం లేదు. నెలల తరబడి నిర్వహణ లేక పిచ్చిమొక్కలు, ముళ్లపొదల్లోనే దర్శనమిస్తున్నాయి. ప్రకృతి వనాల చుట్టూ ఏర్పాటు చేసిన ముళ్లకంచె పూర్తిగా ధ్వంసమై పోవడంతో పశువుల సంచారం పెరిగిపోయి మొక్కలు కనిపించకుండానే పోతున్నాయి. పూల మొక్కలతో పాటు ఔషధ మొక్కలను పెంచాలని అధికారులు సూచించినా.. అవేమీ పట్టించుకున్నట్లు కనిపించడం లేదు. పల్లె ప్రకృతి వనాలపై నిఘా లేకపోవడంతో మొక్కలు ధ్వంసమైపోయి పిచ్చిమొక్కలతోనే దర్శనమిస్తున్నాయి.ప్రకృతి వనాల్లో పెంచే మొక్కలకు నిత్యం నీటిని అందించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాల్సిన సిబ్బంది అవేమీ పట్టించుకోక పోవడంతో ప్రమాదకరంగా మారుతున్నాయి. మొక్కల మధ్య పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగిపోవడంతో విష సర్పాల సంచారంతో గ్రామస్థులెవరూ అటువైపు వెళ్లడం లేదు. ఎంపీడీవోలు, ఎంపీవోలు కూడా నెలల తరబడి గ్రామాల వైపు కన్నెత్తి చూడకపోవడంతో పల్లె ప్రగతి పనులు అధ్వానంగా మారుతున్నాయి. అడిగే నాథుడే లేకపోవడం తో పంచాయతీ బాసులు కూడా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రతీ గ్రామ పంచాయతీ పరిధిలో రికార్డుల్లోనే ప్రకృతి వనాలు కనిపిస్తున్నా.. క్షేత్ర స్థాయిలో మాత్రం మైదానాలుగా మారిపోయాయి. ఇప్పటికైనా అధికారులు పల్లె ప్రకృతి వనాలను పాడవకుండా చర్యలను చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# రైతుల పండుగగా పేరుగాంచిన గోవర్ధనగిరి పూజలు

యాదాద్రి భువనగిరి / అక్టోబర్ వుదయం ప్రతినిధి : ఒక సంఘటన విషయంలో ఇంద్రుడు శ్రీకృష్ణుని దగ్గరికి వచ్చి శరణు కోరిన విషయంపై కృష్ణుడు క్షమించిన నాటి నుండి ఇంద్ర యాగం అనే పూజ రాను రాను గోవర్ధన పూజగా మారింది.

**పూజ ప్రాముఖ్యత**

ఈరోజు దేశవ్యాప్తంగా గోవర్ధన పూజలు జరుపుకుంటారు. శ్రీకృష్ణ భగవానుడి ఆరాధనకు అంకితం చేయబడింది అతను ఇంద్రదేవుని కోపం ఉండి ప్రజలను రక్షించడానికి గోవర్ధన కొండను ఎత్తిన జ్ఞాపకార్థంగా ఈ యొక్క చరిత్రకు ప్రాముఖ్యత దాల్చింది.

గోవర్ధన పూజకు సంబంధించిన పౌరాణిక కదా శ్రీకృష్ణుడు ఇంద్రుని గర్వాన్ని అణిచివేసి గోవర్ధన పర్వతాన్ని పూజించాడు. ఈ రోజున ప్రజలు తమ ఇళ్లలో ఆవుపేడతో గోవర్ధన పర్వతాన్ని తయారుచేసి కొందరు ఆవుపేడను పూజిస్తారు మరియు కొంతమంది ఆవు పేడతో భూమిపై గోవర్ధన్ చేస్తారు. పండుగ ఉద్దేశం ఇంద్రుని అహంకారాన్ని తొలగించడం ద్వారా గోవర్ధన పర్వతానికి ఈ పూజ ప్రారంభమైంది. గోవర్ధన పూజ అనేది సమాజం భాగస్వామ్యం మరియు ప్రకృతి సమృద్ధిని గుర్తించే వేడుక ఇది భూమి అందించిన వనరులను అభినందించడానికి మరియు పర్యావరణం పట్ల బాధ్యత భావాన్ని పెంపొందించడానికి ప్రజలను ప్రోత్సహిస్తుంది.

**పూజలు ఎలా ప్రారంభిస్తారు**


ఆ రోజు ఉదయాన్నే లేచి, తల స్నానం చేసి, ఆవు పేడతో శ్రీకృష్ణుని విగ్రహాన్ని తయారుచేసి షాడోపచారులతో శ్రీకృష్ణుని ఆదరిస్తూ, అన్నప్రాశులు, రకరకాల పిండి వంటలు, పదార్థాలు శ్రీకృష్ణునికి నైవేద్యంగా సమర్పించి ఆ తర్వాత ఆటపాటలతో సంతోషంగా గడిపి, ఈ ప్రసాదాన్ని సామూహికంగా పూజిస్తారు.

గోవర్ధన గిరి అని పేరు ఎందుకు వచ్చింది

గోవర్ధనగిరి అనేది ఒక సంస్కృత పదం భాగవతంలో ప్రస్తావించబడిన ఒక పర్వతం పేరు. దీనిని హిందువులు పవిత్రంగా భావిస్తారు. ఈ పర్వతం ప్రస్తుతం బృందావనం పట్టణానికి సమీపంలో ఉంది. గోవర్ధనం అనగా గోవుల్ని వర్ధనం అనగా వృద్ధి చేయడం అని అర్థం. శ్రీకృష్ణుడు యాదుల కులంలో ఉండగా ఒకసారి దేవేంద్రుడు యాదవులపై కోపించి కుండపోతగా వర్షం కురిపించాడు అప్పుడు వారు శ్రీకృష్ణుని వేడుకొనగా తన చిటికెన వేలుతో ఈ పర్వతాన్ని పైకి ఎత్తగా వారంతా ఆ వర్షం తగ్గేవరకు దాని కిందన తలదాచుకుంటారు. కృష్ణుని వైష్ణవ భక్తులు ఎక్కువగా ఈ ప్రాంతంలో ఉంటారు. ఈ విధంగా శ్రీకృష్ణుడు అక్కడివారికి ఈ విధమైన అండగా నిలవడంతో అక్కడ ప్రజలు ఈ కొండ చుట్టూ జపాలు, గానాలు, భజనలు, గిరి ప్రదక్షిణలు చేస్తుంటారు. ఈ గిరి పరిసర ప్రాంతాలలో శ్రీకృష్ణుడు, బలరాముడు వాళ్ళు చాలా విశేషమని ప్రాముఖ్యంగా వెలుగులోకి వచ్చింది.

**దేవేంద్రుని కోపానికి గల కారణాలు**

పౌరాణిక నమ్మకం ప్రకారం శ్రీకృష్ణుడు ఒకరోజు ప్రజలందరూ వివిధ రకాల వంటకాలు తయారు చేయడం పూజ మండపం అలంకరించడం మరియు తెల్లవారుజాము నుండి పూజా సామాజిక సేకరించడంలో నిమగ్నమై ఉండడం చూశాడు. అప్పుడు శ్రీకృష్ణుడు యశోదన అడిగారు. ఈ రోజున ఈ ప్రజలందరూ ఎవరిని పూజించడానికి సిద్ధమవుతున్నారు అనడిగా తల్లి యశోద కొడుకుకు బ్రజ్ ప్రజలందరూ ఇంద్రుని పూజించడానికి సిద్ధమవుతుందని తెలుపగా అప్పుడు అందరు ఎందుకు పూజిస్తారని అడగగా దీంతో తల్లి యశోద మాట్లాడుతూ దేవేంద్రుడు ఆవులకు మేతగా వర్షాలకు ఇస్తారని చెప్పాడు. అప్పుడు దేవేంద్రుని కర్తవ్యం వర్షం అందించడం కదా, మనం పూజించవలసి వస్తే మనం గోవర్ధన పర్వతాన్ని పూజించాలి.



ఎందుకంటే మనం ఆవులు అక్కడ మేపుతాం మరియు గోవర్ధన పర్వతం నుండి పనులు పువ్వులు కూరగాయలు మొదలైనవి కూడా లభిస్తాయి దీని తర్వాత రోజు ప్రజలందరూ దేవేంద్రునికి బదులుగా గోవర్ధన పర్వతాన్ని పూజించడం ప్రారంభించారు దేవరాజు ఇంద్రుడు దీనికి అవమానంగా భావించి కోపంతో ఉండబోత వర్షం కురిపిస్తారు ఇది చుట్టూ వినాశనం కలిగించింది తనకు తమ పశువులకు కాపాడేందుకు అందరు పరుగులు తీశారు అప్పుడు బ్రెస్ ప్రజలు ఈ పత్తులు తమపైకి తెచ్చేందుకు కృష్ణుని నిర్మించడం ప్రారంభించారు ఇది విన్న శ్రీకృష్ణుడు దేవేంద్రుని అహంకారం తొలగించి ప్రజలందరి రక్షించడానికి గోవర్ధన ఫలితాన్ని పైకి ఎత్తాడు వాసులందరూ గోవర్ధన పర్వత కిందికి ఆశయం పొంది దీని తర్వాత దేవేందర్ ని తన తప్పును గ్రహించి శ్రీకృష్ణుని క్షమాపణ చెప్పి చెప్పాడు ఇది గోవర్ధన పూజలో గోవర్ధన పర్వతాన్ని పూజించి సంప్రదాయంగా ప్రారంభమైంది.

**దీపావళి రోజున ఎందుకు జరుపుకుంటారు**

గోవర్ధన పూజ దీపావళి తర్వాత రోజు శ్రీకృష్ణుడు ఇంద్రుని జయించిన రోజున పండుగను జరుపుకుంటారు. బృందావనంలో ప్రతి సంవత్సరం ఈ పూజ ఇంద్రుని సంతృప్తి పరచడం కోసం సంబరంగా జరిపేవారు అయితే మనం గోపాలూరం కదా మనం గోవులను పూజించాలిగాని ఇంద్రుని ఎందుకని తండ్రి నంద్రిన్ని, గ్రామవాసుల్ని ప్రశ్నించాడు. దానివలన ఇంద్రుని పూజించడం ప్రజలు మానేశారు. దీంతో కోపం వచ్చిన ఇంద్రుడు ఏడు రోజులు కుండపోతగా రాళ్ల వర్షాన్ని కురిపించాడు దీంతో దిక్కుతోచని పరిస్థితుల్లో ప్రజలు శ్రీకృష్ణుని వేడుకొనగా గోవర్ధన పర్వతాన్ని పైకెత్తి దాని కింద గోపాలురుని, గోవుల్ని రక్షిస్తాడు. ఇంద్రుడు చివరకు ఓటమి అంగీకరించి కృష్ణుని భగవంతునిగా గుర్తిస్తాడు. భావత పురాణం ప్రకారం వేద కాలం నాటి బలిదానాన్ని వ్యతిరేకించి కర్మ సిద్ధాంతాన్ని తన ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేశాడు.

**గోవర్ధన పూజ ఎప్పుడు చేస్తారు**

గోవర్ధన పూజ అనేది దీపావళి మరుసటి రోజు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. అందులోనూ ఈ ఏడాది 2024లో తిధులు సమయంలో కాస్త తేడాలు రావడం వల్ల దీపావళి అమావాస్య రెండు రోజులు ఉంటుంది అందువలన అక్టోబర్ 31 తో పాటు నవంబర్ ఒకటవ తేదీ కూడా దీపావళి జరుపుకుంటారు అదేవిధంగా దానిలో భాగంగానే నవంబర్ మూడవ తేదీన గోవర్ధన పూజ జరుపుకోవడం జరుగుతుంది.

ఈ రోజు నుండి తెలుగు రాష్ట్రాల వారికి కార్తీకమాసం కూడా ప్రారంభమైనట్లు గోవర్ధన పూజ జరుపుకోవడం వెనుక పురాణాల కాలంలో నాటి నుండి ఒక కథ ప్రచురణంలో ఉండటమే విశేషం.

**ఇతర రాష్ట్రాలలో సంప్రదాయం**

గుజరాతి సంప్రదాయ ప్రకారం వారికి కొత్త సంవత్సరం ప్రారంభమైనట్లు దీపాలతో పాత సంవత్సర ముగిసిపోగా గోవర్ధన పూజతో కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతూ సంప్రదాయ ఉత్సవాలు జరుపుతూ ఊరేగింపులు నృత్యాలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటారు. గోవర్ధన పూజ రోజున అన్నకూట్ పూజా ని కూడా పిలుస్తారు. ఎందుకంటే ఆ రోజున అన్ని అన్నకూటాని సమర్పించే సంప్రదాయం ఉంది. ఈ రోజున గోవర్ధన పర్వతం మరియు పశువుల ఆకారాన్ని ఇంటి ప్రాంగణంలో ఆవు పేడతో తయారుచేసి పూజలు చేస్తారు. గోవర్ధన పూజ కథ ద్వాపర యుగానికి సంబంధించిందని చెబుతుంటారు.

ఈ పండుగ ప్రకృతి ప్రాముఖ్యతను గుర్తుచేస్తుంది. ఐక్యత శ్రీకృష్ణుని దైవిక శక్తులను గుర్తు చేసుకుంటూ ఈ పండుగను జరుపుకుంటారు. భక్తులు ఈ పండుగ రోజున పూజించి అన్నం, పిండి పదార్థాలు రాశులుగా పోసి పర్యావరణాన్ని రక్షించాలని, గౌరవించాలని సందేశాన్ని ఇచ్చే పండుగ పేరుగాంచింది. దీపావళి తర్వాత చేసుకున్న గోవర్ధన్ పూజకు చాలా లోతైన అర్థం ఉంది. దీపావళి దీపాలు వెలుగులు, వినయం, ఉత్సవాలను సూచిస్తుంది. గోవర్ధన పూజ మనల్ని రక్షించే ప్రకృతిని, మన కాపాడుకోవాల్సిన అవసరం ఉన్నదని అది మన బాధ్యత అని గుర్తు చేస్తుంది. ఆహార పదార్థాలను రాసులుగా పోసి గోవర్ధన కొండ రూపాన్ని నిర్మిస్తారు. ఇది అందరిలో ఐక్యతను, సమాజ బంధాన్ని ప్రోత్సహిస్తుంది. అందుకే దీన్ని అన్నకూటాను కూడా పిలిచారు. ఈ సంప్రదాయం అందరికీ పంపిణీ చేస్తారు. పూర్వం గోవర్ధన కొండ దగ్గర ఉండే ప్రజలు ఇంద్రుని పూజించేవారు.

తదనంతరం కృష్ణుని పూజించడం ఆనవాయితీగా వస్తుంది.



బత్తుల గణేష్
జర్నలిస్ట్, యాదాద్రి భువనగిరి జిల్లా
సెల్ : 9177108128

# మెమోరియల్ సర్వీస్ సొసైటీ సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.



కాగజ్ నగర్,నవంబర్2,(వుదయం ప్రతినిధి) : శ్రీ కొత్తపల్లి వెంకటలక్ష్మి- చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటీ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు,సొసైటీ వ్యవస్థాపకులు డా.కొత్తపల్లి శ్రీనివాస్- అనిత లు అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కిమ్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో శ్రీ కొత్తపల్లి వెంకటలక్ష్మి- చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటీ వారి ఆధర్వంలో ప్రతి మంగవారం నిర్వహించే ఉచిత కంటి పరీక్షలో ఎంపికైన క్యాటరక్ట్ పేషంట్లను సొసైటీ ఖర్చులతో రవాణా, భోజనం సదుపాయం కల్పించి 10 మందికి ఆపరేషన్ కోసం శనివారం రోజున బెల్లంపల్లి లయన్స్ కంటి ఆస్పత్రికి పంపించిన డా.కొత్తపల్లి శ్రీనివాస్, డా.కొత్తపల్లి అనిత అనంతరం డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలలో వేల మందికి ఆపరేషన్ చేయించామని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆపరేషన్ చేయించికొని లబ్ధి పొందిన వారు మరి కొంతమందినీ ప్రోత్సహించాలని కోరారు.ఐ క్యాంప్ ఇన్చార్జి గోపి కిమ్స్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి సర్వేను విజయవంతం చేయండి...

: కాంగ్రెస్ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్, నవంబర్ 2,(వుదయం ప్రతినిధి ),మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగి రెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విస్తృత స్థాయి సమావేశంలో భాగంగా కుల గణన సమావేశంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కెవిఅర్ గార్డెన్స్ కొంపల్లి లో నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి సమగ్రహ ఇంటింటి సర్వే కుటుంబ సర్వేలో ప్రతి ఒక్కరు పాత్రలై కార్యక్రమన్ని విజయవంతం చేస్తూ కుల గనన ప్రతి ఇంటికి సర్వే నిర్వహించే అధికారులకు తోడ్పడాలని తెలంగాణ రాష్ట్రం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కుల గణన సర్వేలో ప్రతి ఒక్కరు పాత్రులై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ శాసన మండలి చీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, జెడ్పిటిసి చైర్ పర్సన్ మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పట్నం సునీత మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు సుధీర్ రెడ్డి, మైనంపల్లి హనుమంత రావు, కూన శ్రీశైలం గౌడ్, జంగయ్య యాదవ్, పరమేశ్వర్ రెడ్డి, బండి రమేష్, డాక్టర్ జి.వి.వెన్నెల, డిసిసి అధ్యక్షులు కే.యమ్ ప్రతాప్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి, తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యురాలు జోష్ణ శివారెడ్డి, తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ సభ్యురాలు భవాని, జిల్లా నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ,చిన్నపిల్లల రక్షణే పోలిస్ శాఖ తొలి ప్రాధాన్యత.

## జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస్ రావు.



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 2, (వుదయం జిల్లా ప్రతినిధి ): జిల్లాలోని మహిళలు, యువతులు ఎవరైనా హింసకు గురి అయినట్లయితే నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మహిళలు, చిన్నపిల్లల రక్షణ కోసం షీటీం, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీం, భరోసా సెంటర్లు పనిచేస్తున్నాయని తెలిపారు. విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యం గా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల, పాఠశాలల విద్యార్థులకు ర్యాగింగ్, ఈవీ టీజింగ్, ఫోక్సో, షీటీం, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ పై షీ టీం , భరోసా టీం మరియు సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారుల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. వీరితోపాటు ఉపాధి హామీ పనికి వెళ్లే మహిళలకు కూడా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. అదేవిధంగా మహిళలు పనిచేసే ప్రదేశాల్లో ఏదైనా హింసకు గురి అయినట్లయితే షీ టీం ని సంప్రదించాలని తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా సెప్టెంబర్ నెలలో షీటీం ద్వారా 25 హాట్స్పాట్ ప్రదేశాలను గుర్తించినట్టు, 11 అవేర్నెస్ ప్రోగ్రామ్స్, ద్వారా విద్యార్ధిని, విద్యార్థులకు అవగాహన కల్పించామని మరియు మూడు పిర్యాదులు స్వీకరించమని, వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. చిన్న పిల్లలు, మహిళల రక్షణ విషయంలో పోలీసు శాఖ పటిష్ట చర్యలు చేపడుతుందన్నారు. మహిళలు సామాజిక మాధ్యమాలైన ఫేస్ బుక్, వాట్సాప్, ఇన్స్టాగ్రామ్ వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని, ఫొటోలు, వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల భద్రత చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎవరైనా మహిళలు ,పిల్లలు హరాష్మెంట్ గురి అయినట్లు గమనిస్తే, పోలీసులను నేరుగా సంప్రదించలేని వారు షీ టీం ని సంప్రదించాలని తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా రెండు షి టీమ్ లు పనిచేస్తున్నాయని, అసిఫాబాద్ డివిజన్ షీ టీం నెంబర్ 8712670564, కాగజ్నగర్ డివిజన్ షీ టీం నెంబర్ 8712670565 లేదా డయల్ 100కు సమాచారం అందించాలని, సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. బాధితులు ఎవరైనా షి టీం మరియు భరోసా సెంటర్ ను సంప్రదించినట్లయితే షీ టీం మరియు భరోసా సెంటర్ సభ్యులు మీ ఇంటికి వచ్చి మీకు తగు న్యాయ, వైద్య మరియు ఇతర సేవా సహకారాలు అందించడం జరుగుతుందని తెలియజేశారు.

# ఒప్పంద ప్రతిపాదికన బోధన సిబ్బంది పోస్టుల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ.

ఆసిఫాబాద్, నవంబర్2,(వుదయం ప్రతినిధి) : కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాజిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో ఒప్పంద ప్రతిపాదికన గౌరవ వేతనం పద్ధతిలో బోధన సిబ్బంది పోస్టులను భర్తీ చేసేందుకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ శనివారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు. 21 విభాగాలలో 6 ప్రొఫెసర్, 20 అసోసియేట్ ప్రొఫెసర్, 20 అసిస్టెంట్ ప్రొఫెసర్, 52 సీనియర్ రెసిడెంట్ పోస్టులను భర్తీ చేయడం జరుగుతుందని, ఈ నెల 4వ తేదీ నుండి 8వ తేదీ వరకు ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని, వాక్ ఇన్ ఇంటర్వ్యూ పద్ధతిన అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 12వ తేదీ ఉదయం 10 గంటలకు హాజరుకావాలని తెలిపారు.


విద్యార్హత, కులం, నివాస ధ్రువీకరణ పత్రాలు, ఇతర ధ్రువీకరణ పత్రాలు ఒరిజినల్స్, ఒక జత నకలు ప్రతులతో హాజరు కావాలని, అభ్యర్థులు నవంబర్ 1, 2024 నాటికి 69 సంవత్సరాలు లోపు వయసు కలిగి ఉండాలని, పోస్టుల ఖాళీలు, విద్యార్హత వివరాల కొరకు కళాశాల వెబ్ సైట్ %http://gmckumrambheemasifabad.org లో సంప్రదించవచ్చని తెలిపారు.

# పలువురి కుటుంబాలను పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల నవంబర్ 02(వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలంలోని అయిలాపూర్ చిన్నమెట్పల్లి గ్రామాలలో ఇటీవల మృతి చెందిన పలువురి కుటుంబాలను శనివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు పరామర్శించారు అయిలాపూర్ గ్రామానికి చెందిన జౌడీ లింగారెడ్డి అత్త పన్నాల లింగారెడ్డి తోట్ల మహేష్ కోటగిరి చంద్రమౌళి గోపిడి నారాయణల మాతృమూర్తులు ఇటీవల మరణించగా వారి కుటుంబాలను జువ్వాడి కృష్ణారావు గ్రామంలోని వారి వారి కుటుంబాలను పరామర్శించారు ఈకార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు కోరుట్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ గౌడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి నక్క సుధీర్ ముక్కెర రాజేష్ ఎల్లేటి పుల్లారెడ్డి గడ్డం హనుమక్క కరిపెల్లి అజయ్ చింతకుంట సంజీవరెడ్డి కురుమ తిరుపతి ఏలేటి జలపతి రెడ్డి తోట్ల మహేష్ దయతి ప్రకాష్ రాఘవరెడ్డి అదీబ్ తదితరులు పాల్గొన్నారు

# ఏసీబీ దాడులు.. తహసిల్దార్, పంచాయతీ కార్యదర్శి అరెస్ట్.



ఆసిఫాబాద్, నవంబర్2,(వుదయం ప్రతినిధి) : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ తహసీల్దార్ కార్యాలయంలో శనివారం రోజున నిర్వహించిన ఏసీబీ దాడుల్లో తహసిల్దార్, పంచాయతీ కార్యదర్శి అరెస్ట్ చేశారు. కొమురం భీం జిల్లా జైనూర్ మండలం తహసిల్దార్ కార్యాలయంలో ఏసీబీ డిఎస్పీ రమణ మూర్తి సీఐ కృష్ణ కుమార్ ఆధ్వర్యంలో ఏసీబీ దాడులు నిర్వహించారు. జెండాగూడ సీసీ రోడ్లకు సంబంధించిన బిల్లు రూ. 9,10,000 చెక్కులు ఇచ్చేందుకు శుభోద్ అనే ఒక కాంట్రాక్ట్ దగ్గర 12,000 వేలు లంచం డిమాండ్ చేశారు. ఈ లంచం తీసుకుంటూ జైనూర్ తహసిల్దార్ తిరుపతి జెండగుడా పంచాయతీ కార్యదర్శి శేఖర్ లు పట్టుబడ్డారు. ఇద్దరీపై కేస్ నమోదు చేసినట్లు డిఎస్పీ రమణమూర్తి వెల్లడించారు.

# నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు

## ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



రాయపర్తి నవంబర్ 2 (వుదయం ప్రతినిధి):మండలం జగనాథపల్లి గ్రామానికి చెందిన కందుకూరి లచ్చుమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా నిరుపేద కుటుంబానికి చెందిన లక్ష్మమ్మ కుటుంబాన్ని ఆదుకోవాలని ఉద్దేశంతో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాలనుసారంగా శుక్రవారం బాధ్యత కుటుంబానికి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపార్టీ శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షుడు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి సురేందర్ నాయక్ రాథోడ్ నిరుపేద కుటుంబం అని గుర్తించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని ఉద్దేశంతో నిరుపేద కుటుంబాని గుర్తించిన తర్వాత ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డివెంటనే స్పందించి వారి కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో లేతకుల మధుకర్ రెడ్డి ,యాదవ్ రెడ్డి ,ఎండి యూసఫ్, కోళ్ల సంపత్ ,రవి మచ్చ మారయ్య, కందుకూరి ఉప్పలయ్య, కందుకూరి మహేందర్ ,గూడెల్లి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## కుల గణనతోనే ప్రతి ఒక్కరికి న్యాయం
## ఎమ్మెల్సీ దండే విఠల్.



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 2, (వుదయం జిల్లా ప్రతినిధి):తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశానుసారం. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని రోజ్ గార్డెన్ లో శనివారం రోజున జిల్లా డిసిసి అధ్యక్షుడు కొక్కిరల విశ్వప్రసాద్ సారధ్యంలో ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కుల గణన చర్చ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన కార్యక్రమాన్ని ప్రతిక్కరు విజయవంతం చెయ్యాలని సూచించారు.

కుల గణనతోనే ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అన్ని సంఘాల నాయకుల మరియు రాజకీయ పార్టీల నేతల విలువైన సూచనలను జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిస్తాం అని ఆయన అన్నారు.

## బీసీ కమిషనర్ చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన బీసీ ఎస్సీ నాయకులు



రాయపర్తి నవంబర్ 2 (వుదయం ప్రతినిధి):హన్మకొండ కలెక్టర్ కార్యాలయానికి బీసీ కార్పొరేషన్ చైర్మన్ స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ల బీసీ అద్యయనం కొరకు ఉమ్మడి వరంగల్ కు వచ్చిన సందర్భంగా కమీషన్ చేర్మెన్ గోపిశెట్టి నిరంజన్ ను మర్యాద పూర్వ కంగా కలిసిన ఉల్లెంగల యాదగిరి మద్య ప్రదేశ్ ఓబీసీ కాంగ్రెస్ ఇంచార్జ్ , మండల నాయకులు ఉల్లెంగల యాదగిరి , ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గబ్బెట బాబు , రజక ఉద్యమ నాయకు మడేల్ వీరన్న శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో బీసీల అధ్యయన కోసం ప్రతి ఒక్కరు సమగ్రంగా సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/( వుదయం ప్రతినిధి) ఇటీవల కాలంలో డోర్నకల్ మండలంలోని బూరుగుపాడు శివారు దుబ్బ తండా గ్రామపంచాయతీ పరిధిలో వినోద్ అనే వ్యక్తిపై బాదావత్ సురేష్ కత్తితో దాడి చేశాడు.పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి నిందితున్ని అరెస్ట్ చేశారు.ఈ సందర్భంగా సిఐ భూక్య రాజేష్ విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ పాత కక్షలు మనసులో పెట్టుకొని వినోద్ పై కత్తి దాడి చేయడంతో బాదావత్ సురేష్ పై కేసు నమోదు చేసి శనివారం రిమాండ్ కు తరలించారని సీఐ తెలిపారు. ప్రస్తుతం వినోద్ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని ప్రమాదం ఏమి లేదని చెప్పారు.చట్టం ఎవరికి చుట్టం కాదని సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ ఉమా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## ఎంపీ బలరాం నాయక్ ఆదేశాల మేరకు. అభివృద్ధి డోర్నకల్ రైల్వే జంక్షన్



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ /(వుదయం ప్రతినిధి )

కాంగ్రెస్ పార్టీ ఎంపీ బలరాం నాయక్ ఆదేశాల మేరకు డోర్నకల్ థర్డ్ మెయిన్ రోడ్డు ఫోర్త్ మెయిన్ రోడ్డు సంబంధించిన రైల్వే సైట్ కాలవను తొలగించి ప్రయాణికులకు ఇబ్బంది కలకుండా మూసివేసిన రోడ్డును తొలగించారు ఎంపీ గారికి ధన్యవాదాలు తెలియజేసిన డోర్నకల్ పురాతమైన రైల్వే జంక్షన్ అభివృద్ధి జరగాలని కాంగ్రెస్ పార్టీ ఎంపీ బలరాం నాయక్ కోరారు, ఈ కార్యక్రమంలో, శ్రీ రామ్ నాయక్,%చీ% రమేష్ నాయక్

# కులగణనలో వనపర్తి నియోజకవర్గం రాష్ట్రం రోల్ మోడల్ అవ్వాలి

**సర్వేలో కార్యకర్తలు విధిగా పాల్గొనాలి**
**సర్వేలో వనపర్తి నియోజకవర్గం రాష్ట్రానికే రోల్డ్ మోడల్ గా నిలవాలి**
**కాంగ్రెస్ కార్యకర్తలు సర్వే చేపట్టే అధికారుల మమేకమై సర్వే చేయించాలి**
**సర్వే చేపట్టే అధికారులతో గ్రామాల్లోని కార్యకర్తలు నాయకులు మమేకమవ్వాలి**
**ప్రతి ఒక్కరి వివరాలను పూర్తిస్థాయిలో నమోదు చేసే విధంగా జాగ్రత్తపడాలి**
**ప్రతి కార్యకర్త విధిగా సర్వేలో పాల్గొనాలి**
**వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**



వనపర్తి నవంబర్ 02(వుదయం ప్రతినిధి):ఈనెల 6వ తేదీ నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వేలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తప్పకుండా పాల్గొనాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సూచించారు. శనివారం వనపర్తి పట్టణంలోని దాచా లక్ష్మయ్య ఫంక్షన్ హాలులో నిర్వహించిన కుల గణన సర్వేపై అభిప్రాయ సేకరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. సర్వేలో వనపర్తి నియోజకవర్గం రాష్ట్రానికే రోల్డ్ మోడల్ గా నిలవాలని ఆ విధంగా కాంగ్రెస్ కార్యకర్తలు సర్వే చేపట్టే అధికారుల మమేకమై సర్వే చేయించాలని ఎమ్మెల్యే సూచించారు. సర్వే చేపట్టే అధికారులతో గ్రామాల్లోని కార్యకర్తలు నాయకులు మమేకమవ్వాలని ప్రతి ఒక్కరి వివరాలను పూర్తిస్థాయిలో నమోదు చేసే విధంగా జాగ్రత్తపడాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ చేపట్టిన పాదయాత్రలో తన దృష్టికి వచ్చిన పలు సమస్యలను లోతుగా అధ్యయనం చేసిన రాహుల్ గాంధీ కుల గణన చేపట్టాలని చేసిన ఆదేశాల మేరకే పోయిన నెల 30వ తేదీన గాంధీభవన్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో, కుల గణనపై సానుకూల సమగ్ర చర్చ జరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గతంలో కేవలం బీహార్ లోనే ఈ కుల గణన కార్యక్రమం జరిగిందని, తదనంతరం నేడు తెలంగాణ రాష్ట్రంలోనే కుల గణన కార్యక్రమం చేపట్టామని ఎమ్మెల్యే వివరించారు. ప్రతి కార్యకర్త విధిగా సర్వేలో పాల్గొనాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సీనియర్ కార్యకర్తలు, నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభిప్రాయానికి అనుగుణంగా ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణం వెంటనే ఆపాలి

**సి పి ఎం జిల్లా కార్యదర్శి వెంకటస్వామి డిమాండ్**



అలంపూర్ నవంబర్ 2 (వుదయం ప్రతినిధి) రాజోలి మండలం పెద్ద ధన్వాడ గ్రామ శివారులో నిర్మించ తలపెట్టిన ఇథనాల్ పరిశ్రమను వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వెంకటస్వామి డిమాండ్ చేశారు. శనివారం పరిశ్రమ నిర్మాణ స్థలాన్ని సిపిఎం జిల్లా కమిటీ బృందంతో కలిసి పరిశీలించారు. అక్కడ పంట పొలాలను, రైతులను పెద్ద ధన్వాడ గ్రామస్తులను కలిసి వారితో మాట్లాడి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అనంతరం రాజోలి మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడారు. ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ స్థానికంగా ఎలాంటి అనుమతులు లేకుండా పరిశ్రమ యాజమాన్యం పరిశ్రమ నిర్మాణానికి పూనుకోవడం సరైనది కాదని కనీసం గ్రామపంచాయతీ అనుమతి కూడా తీసుకోలేదని తెలిపారు. 27 ఎకరాలు భూమి పరిశ్రమ కోసం సేకరించామని చెబుతున్న యాజమాన్యం కేవలం 6 ఎకరాల 29 గుంటలకు మాత్రమే నాలా పర్మిషన్ రెవెన్యూ డిపార్ట్మెంట్ దగ్గర తీసుకున్నారని తెలిపారు. పరిశ్రమ నిర్మాణం కోసం సేకరించిన భూమికి ఆనుకుని గత ప్రభుత్వ హయాంలో దళితులకు ఇచ్చిన మూడెకరాల భూమి 156 ఎకరాలు ఉన్నదని ఆ భూమిలో దళితులంతా సాగులో ఉన్నారని పంటలు వేశారని ఆ భూమి మొత్తం కాలుష్యానికి గురవుతుందని, అలాగే 2009 సంవత్సరం వరదల సందర్భంగా చిన్నదన్వాడ గ్రామం ముంపుకు గురైన సందర్భంగా ఆ గ్రామ ప్రజలకు ఇంటి స్థలాల కొరకు సేకరించిన భూమి కూడా పరిశ్రమకు సేకరించిన భూమికి ఆనుకుని ఉన్నదని ఇలాంటి చోట ప్రభుత్వం ఎలా అనుమతులు ఇచ్చిందని ప్రశ్నించారు. ప్రజల ఇబ్బందులను గమనించకుండా ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా పరిశ్రమ నిర్మాణానికి ప్రభుత్వం అనుమతులు ఇవ్వడం సరైనది కాదని అన్నారు.

పరిశ్రమ ఏర్పాటు అయితే వచ్చే ఇబ్బందులు ధ్వని కాలుష్యం, వాయు కాలుష్యం, నీటి కాలుష్యం వీటివల్ల వచ్చే దుష్పరిణామాలు ఆరోగ్య సమస్యలు వీటన్నింటినీ పరిగణలోకి తీసుకోకుండా పరిశ్రమ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వడం ప్రజలను విస్మరించి కేవలం పెట్టుబడి దారులకు న్యాయం చేయడం కోసమే గతప్రభుత్వ వైఖరి ఉన్నట్లుగా అర్థమవుతుందని అన్నారు.

పరిశ్రమ ఏర్పాటు అయితే ఇబ్బందులు ఎదురవుతాయని తమ పచ్చటి పంట పొలాలు నాశనం అవుతాయని తుంగభద్ర నది నీళ్లు కాలుష్యం అవుతాయని రాజోలి మండలంలోని పెద్ద ధన్వాడ, చిన్న ధన్వాడ, ననసూరు, మాన్ దొడ్డి, చిన్న తాండ్రపాడు, నౌరోజీ క్యాంపు తదితర గ్రామాల ప్రజలందరూ ఆందోళన చెందుతున్నారు.

ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో నారాయణపేట జిల్లా మరికల్ మండలం చిత్తనూరు దగ్గర, కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పార్లపల్లి దగ్గర నిర్మించిన ఇథనాల్ ఫ్యాక్టరీల పరిస్థితులు అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గమనించిన ఈ ప్రాంత ప్రజలు తీవ్రమైన ఆందోళనలో ఉన్నారని ప్రజల ఆందోళనను పరిగణలోకి తీసుకొని పరిశ్రమ యాజమాన్యం నిర్మించ తల్లి పెట్టిన పరిశ్రమను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం పరిశ్రమ నిర్మాణానికి ఇచ్చిన అనుమతులను ప్రస్తుత ప్రభుత్వం రద్దు చేయాలని కోరారు. ఒకవైపు కేంద్రంలో అధికారం లో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుమతులు ఇస్తూ మరోవైపు స్థానికంగా అదే పార్టీకి సంబంధించిన నాయకులు పరిశ్రమను వ్యతిరేకిస్తున్నామంటూ మాట్లాడటం విడ్డూరంగా ఉందని నిజంగా ప్రజలపై ప్రేమ ఉంటే కేంద్ర ప్రభుత్వంతో ఇచ్చిన అనుమతులను వెంటనే రద్దు చేయించాలని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వెంకటస్వామితో పాటు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రేపల్లె దేవదాసు, రాజు, పరంజ్యోతి, రమేష్, రాజోలి మండల సిపిఎం పార్టీ కార్యదర్శి విజయ్ కుమార్ ఉన్నారు.

## చిట్టి పొట్టి సన్నరకం వంగడం తో అధిక దిగుబడి

**-క్షేత్రస్థాయి పరిశీలనతో రైతుల హర్షం**



ధర్మపురి,నవంబర్ 2 (వుదయం విలేఖరి):జీనెక్స్ సీడ్స్ కంపెనీ వారి చిట్టి పొట్టి సన్నరకం వాళ్లతో తక్కువ కాలంలో ఎక్కువ దిగుబడి సాధించవచ్చు శనివారం క్షేత్రస్థాయి పరిశీలనలో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని కంపెనీ ప్రతినిధులు టీఎస్ఎం రాజశేఖర్, శ్రీ సత్యనారాయణ ఫర్టిలైజర్స్ యజమాని శ్రవణ్ కుమార్ ల అధ్వర్యంలో పేర్కొన్నారు. శనివారం మండలంలోని తీగల ధర్మారం గ్రామంలో జంగలి రవీందర్ అనే రైతు వ్యవసాయ క్షేత్రంలో పండించిన జీనెక్స్ సీడ్స్ కంపెనీ వారి చిట్టి పొట్టి అనే సన్న రకం వంగడం పంటను క్షేత్రస్థాయిలో 100 మంది రైతుల తో కలసి పరిశీలించి రైతులకు వివారించారు.ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు, ఫర్టిలైజర్స్ యజమానులు మాట్లాడుతూ చిట్టి పొట్టి అనే సన్నరకం వంగడం అతి తక్కువ కాలంలో దిగుబడి వచ్చి తక్కువ ఎత్తులో ఎక్కువ దిగుబడినీ ఇస్తుందని, చీడపీడ రోగాలను తట్టుకుంటుందని అన్నారు. వాతావరణ పరిస్థి తులకు అనుగుణంగా ఏపుగా పెరిగి పటిష్టంగా ఉంటుందని గాలి వానలను తట్టుకొని అధిక దిగుబడినీ ఇస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ స్టాఫ్ కరుణా కర్,శివకుమార్, డిస్ట్రిబ్యూటర్ శ్రీ సత్యనారాయణ ఫెర్టిలైజర్స్ శ్రవణ్ కుమార్,సబ్ డీలర్లు రాజరాజేశ్వర ఫర్టిలైజర్స్, గాదేపెల్లి జొన్నల సంతోష్ లక్మి ప్రసన్న ఫర్టిలైజర్స్ ,బోనాల గంగన్న , శ్రీ రామ ఫర్టిలైజర్స్ కొత్తపెల్లి రమేష్,గ్రామ రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ సహకారంతో విద్యా వాలంటరీ కి ప్రతినెల గౌరవ వేతనం




యాదాద్రి భువనగిరి / మోటకొండూర్ : అక్టోబర్ వుదయం ప్రతినిధి : మోటకొండూరు మండలం పరిధిలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామ ప్రాథమిక పాఠశాలలో శనివారం రోజు కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి కంది అనిల్ కుమార్ రెడ్డి, శ్వేతా రెడ్డి చైర్పర్సన్ కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి ఆధ్వర్యంలో నాంచారి పేట గ్రామానికి చెందిన విద్యా వాలంటరీ గంధ మల్ల మౌనికకి గౌరవ వేతనం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కంది చంద్రకళా రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల మీద పేద విద్యార్థుల భవిష్యత్తు కోసం మా ఫౌండేషన్ సేవలు నిరంతరం కొనసాగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక హెడ్మాస్టర్ పి.రజిత సుజాత జ్యోతి విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

**రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**
**రైస్ మిల్లుల వద్ద తాళ్ళ పేరుతో ఎటువంటి కోతులు విధించడానికి వీలు లేదు**
**ధాన్యం కొనుగోలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**





మహబూబాబాద్ జిల్లా, నవంబర్ 02,(వుదయం ప్రతినిధి ):జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం దాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.శనివారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హైదరాబాద్ లోని సచివాలయం నుంచి ధాన్యం కొనుగోలు పై రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ధాన్యం కొనుగోలు పై తీసుకోవాల్సిన చర్యల గురించి పౌరసరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి డి.ఎస్.చౌహన్ అధికారులకు సూచించారు.మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ,లి ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమని, ఏ చిన్న ఇబ్బంది లేకుండా సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు.ప్రభుత్వం కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని అన్నారు. సన్న రకం ధాన్యం సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాల్ 500 రూపాయల బోనస్ ప్రకటించిందని తెలిపారు.జిల్లాలో రూపొందించుకున్న ప్రణాళికల ప్రకారం దాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించాలని,కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ప్యాడీ క్లీనర్, ఇతర సామాగ్రి వెంటనే యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని అన్నారు. దొడ్డు రకం ధాన్యం సన్న రకం కొనుగోలు కేంద్రాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ రావద్దని అన్నారు. జిల్లాలో రైస్ మిల్లర్ల వద్ద తాళు ్ళ పేరుతో ఎటువంటి ధాన్యం కోతలు జర్గవద్దని, కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన తర్వాత కొనుగోలు చేయాలని, రైతుకు ఎటువంటి నష్టం రావడానికి వీలు లేదని మంత్రి స్పష్టం చేశారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని మంత్రి సూచించారు. జిల్లాలోని రైస్ మిల్లర్లకు ధాన్యం కేటాయింపు కోసం బ్యాంకు గ్యారంటీ తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేసిందని, వీటిని కట్టుదిట్టంగా అమలు చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లతో సమావేశాలు నిర్వహించాలని, జీఓ 27 పై చర్చించాలని, రైస్ మిల్లర్లచే బ్యాంక్ గ్యారంటీ సమర్పిస్తామని అండర్ టేకింగ్ తీసుకుని ధాన్యం కేటాయింపు చేయవచ్చని అన్నారు.రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ సమర్పించని పక్షంలో జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం భద్ర పరిచేందుకు అవసరమైన మేర ఇంటర్మీడియట్ గో డౌన్ సన్నద్ధం చేయాలని, ప్రతి జిల్లాలో ధాన్యం కొనుగోలు ఫోన్ నెంబర్ తో కూడిన గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 48 గంటల్లో చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. పక్క రాష్ట్రాల ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా బార్డర్ల వద్ద చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు 27 పై రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించామని, ముందుగా రైస్ మిల్లర్లు అండర్ టేకింగ్ సమర్పించి తర్వాత బ్యాంకు గ్యారంటీలు సమర్పించాలని సమాచారం అందించామని అన్నారు. ఇబ్బంది లేకుండా సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.ఈ సమావేశంలో డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, డి సి ఓ వెంకటేశ్వర్లు, డి.ఎ.ఓ వసంత,డి.హెచ్.ఎస్.ఓ మరియన్న, లీగల్ మెట్రాలజీ అధికారి విజయ్ కుమార్, ఆ.ర్.టి.ఓ భద్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర విద్య కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి కి వినతిపత్రం అందజేసిన బిజెపి జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి



అలంపూర్ నవంబర్ 2 (వుదయం ప్రతినిధి)అయిజ పట్టణమునకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఎస్సి, బి సి. హాస్టల్, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల మంజూరు కొరకు శనివారం జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు తెలంగాణ రాష్ట్ర విద్య కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి కి వినతిపత్రం అందజేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయిజ పట్టణం జోగులాంబ గద్వాల జిల్లాలో రెండో పెద్ద పట్టణం అని అన్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో అతిపెద్ద మండలం. అయిజ పట్టణ, మండల జనాభా సుమారు ఒక లక్ష పైన ఉంటుంది. అయితే పట్టణానికి 20 కిలోమీటర్ల పరిధిలో 60 గ్రామాలు కలవు. రాయలసీమ, కర్ణాటక రాష్ట్రాలతో కూడిన చిట్టచివరి సరిహద్దు పట్టణం అయిజ అని తెలిపారు. అయిజ పట్టణంలో ఒక ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఒక కేజీబీవీ కళాశాల, ఒక గురుకుల కళాశాల, మూడు ప్రైవేట్ కళాశాలలు కలవు. అయిజ పట్టణంలో ఉన్న ఈ కళాశాలలో సుమారు 1000 మంది విద్యార్థులు ఇంటర్ విద్యను అభ్యసిస్తున్నారు. అయిజ పట్టణంలో మూడు ఎకరాలు భూమి ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోసం ఇదివరకే గ్రామ పెద్దలు కేటాయించారు. ప్రభుత్వ బిసి, ఎస్ సి. హాస్టల్ (బాలికల మరియు బాలుర) అయిజ పట్టణము, మండలంలో (12 ప్రభుత్వం 13 ప్రైవేట్) 25 ఉన్నత పాఠశాలలు కలవు. ప్రతి సంవత్సరము సుమారు 1000 మంది విద్యార్థులు ఎస్ ఎస్ సి. పరీక్షలకు హాజరవుతున్నారు. ప్రస్తుతం అయిజ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 400 మంది విద్యార్థులు మాత్రమే ప్రభుత్వ ఉచిత విద్యను అభ్యసిస్తున్నారు. కావున బాలికల కోసం ప్రత్యేకంగా బాలికల జూనియర్ కళాశాలను మంజూరు చేసినట్లయితే మరో 400 మంది పెద బాలికలకు ప్రభుత్వ ఉచిత విద్యను పొందే అవకాశం ఉన్నదని తెలిపారు. కావున ఇంటర్మీడియట్ విద్యను పూర్తి చేసుకున్న విద్యార్థిని విద్యార్థులకు ఉచిత ఉన్నత విద్యను అందించాలనే లక్ష్యంతో, ఇక్కడ ఉన్నటువంటి జనాభా ఇంటర్మీడియట్ కాలేజీలు, ఉన్నత పాఠశాలలు దృష్టిలో ఉంచుకొని అయిజ పట్టణ, మండల ప్రజల చిరకాల వాంఛ అయినా ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు, బాలికల జూనియర్ కళాశాల మంజూరు, బి సి, ఎస్ సి. హాస్టల్స్ కోసం చొరవ తీసుకోవాలని అయిజ పట్టణ, మండల, సమీప మండలాలలోని గ్రామాల ప్రజలందరి తరపున భారతీయ జనతా పార్టీ జోగులాంబ గద్వాల జిల్లా శాఖ ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. ఇంటర్, డిగ్రీ, ఉన్నత విద్యను అభ్యసించడం కోసం అయిజ పట్టణానికి వస్తున్న అయి మండల, సమీప మండలాల గ్రామీణ ప్రాంత పేద విద్యార్థుల కోసం అయిజ పట్టణంలో ఎస్ సి. బాలుర వసతిగృహం (పోస్ట్ మెట్రిక్ హాస్టల్)" మంజూరు చేయించగలరని తెలిపారు. అయిజ పట్టణంలో రెండు ప్రైవేట్ బిఈడి కళాశాలలు, రెండు ప్రైవేటు డిగ్రీ కళాశాలలు, రెండు ప్రైవేట్ ఐటిఐ కళాశాలలు, ఒక ప్రభుత్వ జూనియర్ కళాశాల, మూడు ప్రైవేటు జూనియర్ కళాశాలలు ఉన్నాయి. అన్ని కళాశాలల్లో కలిపి సుమారు రెండువేల మంది విద్యార్థులు అయిజ పట్టణానికి ఉన్నత విద్యను అభ్యసించడానికి ప్రతిరోజు వస్తున్నారు. చాలామంది విద్యార్థులు వివిధ కోర్సులలో ఉన్నత విద్యను అభ్యసించడం కోసం దూర ప్రాంతాల నుంచి అయిజ పట్టణమునకు రావడం, అదేవిధంగా డిగ్రీ, బిఈడి వంటి కోర్సులు ఆన్లైన్ కౌన్సిలింగ్ లో సీట్లు అలాట్ కావడం వలన కూడా అయిజ పట్టణానికి వస్తున్నారు. అయిజ పట్టణంలో ఉన్నత విద్యను అభ్యసించడానికి వచ్చే విద్యార్థులకు వసతి సౌకర్యం లేకపోవడం వలన చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బాలుర ఉన్నత విద్యను ప్రోత్సహించడంలో భాగంగా ముఖ్యంగా బాలుర ఎస్ సి. బాలుర వసతి గృహ సముదాయాము(పోస్ట్ మెట్రిక్ హాస్టల్) మంజూరు చేయడం ద్వారా విద్యార్థులు విద్యా అవకాశాలు సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో మంచి ప్రయోజకులుగా మారే అవకాశం ఉన్నదని అన్నారు. అందువలన అయిజ పట్టణానికి ఎస్సి బాలుర వసతి గృహం పోస్ట్ మెట్రిక్ హాస్టల్" ను మంజూరు చేయాలని అయిజ పట్టణ, మండల ప్రజల పక్షాన భారతీయ జనతా పార్టీ ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో 2023 బీజేపీ పార్టీ సీనియర్ నాయకుడు బాల్గెర శివారెడ్డి, ఓబీసీ జిల్లా అధ్యక్షులు దేవదాసు నాయుడు, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి డబ్లేటి నరసింహ పాల్గొన్నారు.

# చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తాం...

**సన్నరకం వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్...**
**రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి...**
**భూషణ్ రావు పేట కథలపూర్ సిరికొండ గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభం...**
**ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**



కోరుట్ల నవంబర్ 02 (వుదయం ప్రతినిధి) కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వమని రైతును రాజు చేయాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పమని ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు శనివారం ఫ్యాక్స్ ఐకెపి ఆధ్వర్యంలో కథలపూర్ మండల కేంద్రంలో అలాగే భూషణ్ రావు పేట సిరికొండ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రారంభించారు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ దళారీ వ్యవస్థకు స్వస్తి పలికి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో కొనుగోలు కేంద్రాల నిర్వహణను మహిళా సంఘాలకు అప్పజెప్పడం జరిగిందని పేర్కొన్నారు రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రైతులకు ఉచిత విద్యుత్ పంపిణీ ఫైల్ పై తొలి సంతకం చేయడం జరిగిందన్నారు క్షేత్ర స్థాయిలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు రైతులకు మేలు కలిగే కార్యక్రమాలు రాబోయే రోజుల్లో చేపడుతామన్నారు రైతు భరోసా త్వరలోనే ఇస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటన చేశారని గుర్తు చేశారు

రుణమాఫీ లో భాగంగా సుమారు 18 వేల కోట్ల రూపాయలను 22 లక్షల మంది ఖాతాల్లోకి జమ చేశామని తెలిపారు సాంకేతిక సమస్య వల్ల కొందరు రైతుల ఖాతాల్లో జమ కాలేదని అవి జమ చేయడానికి వ్యవసాయ శాఖ బ్యాంకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు రైతుల సంక్షేమం కోసం ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అహర్నిశలు శ్రమించేవాడని అదే స్ఫూర్తితో ప్రస్తుతం రేవంత్ రెడ్డి రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వ పరంగా అనేక కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు కథలాపూర్ మండల కేంద్రంలో 220 కేవి సబ్ స్టేషన్ మంజూరు అయ్యిందని అలాగే సిరికొండ గ్రామంలో 33/11 కేవీ సబ్ స్టేషన్ మంజూరు అయ్యిందని పేర్కొన్నారు కథలపూర్ మేడిపల్లి బీమారం మండలాల వరదప్రదాయని కలికోట సూరమ్మ చెరువు ద్వారా 43 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామని తెలిపారు కలికోట సూరమ్మ చెరువు కుడి ఎడమ కాలువలకు నిర్మాణానికి భూ సేకరణ నిమిత్తం నోటిఫికేషన్ త్వరలోనే మంజూరు చేయడం జరుగుతుందని రైతులందరూ సహకరించాలని పేర్కొన్నారు 17 శాతం తేమ వచ్చాక ధాన్యం తూకం వేయడం జరుగుతుందని కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని రకాల ఏర్పాట్లు చేయడం జరుగుతుందిని స్పష్టం చేశారు కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు ఈకార్యక్రమంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితి నాగరాజు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి అజయ్ మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు చెదలు సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులి హార ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కార్తీకమాసం గంగా హారతి

## పాల్గొన్న ప్రభుత్వ విప్ అడ్లూరి. లక్ష్మణ్





ధర్మపురి నవంబర్ 02(వుదయం విలేకరి): కార్తీకమాసం పురస్కరించుకుని దక్షిణకాశీ ,ధర్మపురి పుణ్య క్షేత్రంలోని శనివారం గోదావరి మాతకు హారతి కార్యక్రమం నిర్వహించగా ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. గోదావరి వద్ద వేద పండితుల ఆధ్వర్యంలో గోదావరి మాతకు ప్రత్యేక పూజాధికార్యక్రమాలు నివహించి హారతి ఇవ్వగా విప్ మండల నాయకులు, అధికారు లతో కలిసి గోదావరికి హారతిని ఇచ్చారు. అనంతరం విప్ మాట్లాడుతూ పవిత్ర కార్తీక మాసంలో నిర్వహించే హారతి కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని,ఈ ప్రాంత ప్రజల పై గోదావరి తల్లి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని,ఆ లక్ష్మీ నరసింహ స్వామి వారి కృప కటాక్షాలు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమములో దేవస్థాన కార్యనిర్వహ ణాధికారి ఎస్. శ్రీనివాస్,మున్సిపల్ చైర్మెన్ సంగి సత్మెమ్మ,మండల నాయకులు ఎస్.దినేష్,వేముల రాజేష్, మార్కెట్ కమిటి చైర్మెన్ చిలుముల లావణ్య లక్ష్మణ్,పట్టణ అధ్యక్షుడు చిపిరిశెట్టి.రాజేష్,మాజీ ఉత్సవ కమిటి సభ్యులు జక్కు. రవీందర్,మున్సిపల్ కౌన్సిలర్లు వేముల. నాగలక్ష్మి,జక్కు.పద్మ, దేవస్థాన వేదపండితులు బొజ్జ రమేష్ శర్మ, పాలెపు ప్రవీణ్ కుమార్ శర్మ, సూపరింటెండెంట్ డి. కిరణ్, సీనియర్ అసిస్టెంట్ ఎ. శ్రీనివాస్, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచార్యులు, అర్చకులు నంబి నరసింహమూర్తి, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, సి.ఐ.రాంన ర్సింహారెడ్డి,ఎన్.ఐ. మహేష్, స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు, శారధ మహిళా మండలి సభ్యులు, వాసవి మహిళా మండళి సభ్యులు, తిరుమల సేవా గ్రూప్, కరీంనగర్ సభ్యులు ,భక్తులు,అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్న ధర్మారం లో ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం



కాసిపేట నవంబర్ 2 (వుదయం విలేకరి) కాసిపేట మండలంలోని చిన్న ధర్మారం గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో కాసిపేట ఆర్థిక అక్షరాస్యత కేంద్రం వారిచే ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు కోమటి చెను గ్రామానికి చెందిన రాజేష్ విద్యుత్ షాక్ తో మరణించగా తెలంగాణ గ్రామీణ బ్యాంక్ కాసిపేట లో పీఎం జె జె బి వై ప్రధానమంత్రి జీవన జ్యోతి భీమా యోజన ఇన్సూరెన్స్ 436 లతో బీమా ఉండటం తో 2. లక్షల రూపాయలు క్లెయిమ్ చేసి నామిని భార్య మౌనిక కు చెక్కు అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులు అయినా అందరూ కేంద్ర ప్రభుత్వ ఇన్సూరెన్సు లు సంబంధిత బ్యాంకు ఇన్సూరెన్సు లు కలిగి ఉండాలి అని ఎస్బిఐ బ్యాంక్ హెల్త్ ఇన్సూరెన్స్ గురించి పొదుపు యొక్క ప్లాన్స్ వివరాలు అటల్ పెన్షన్ యోజన సూకన్య సమృద్ధి యోజన ముద్ర లోన్స్ గురించి వివరించారు తక్కువ వడ్డీ తో బంగారం రుణాలు పొందవచ్చని బ్యాంక్ ఉపయోగాలను అందరు తెలుసుకుని ప్రయోజనం పొందాలని అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ క్రైష్ ర్జా ఫీల్డ్ ఆఫీసర్ సాయి కృష్ణ ఆర్థిక అక్షరాస్యత కేంద్రం రాహుల్ రాజ్ కుమార్ వివో ఏ కృష్ణ గ్రూప్ మహిళలు తదితరులు

# బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎంపీ ధర్మపురి అరవింద్





కోరుట్ల నవంబర్ 02 (వుదయం ప్రతినిధి) గత కొద్ది రోజుల క్రితం మృతి చెందిన భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కార్యదర్శి పీసరి నర్సయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీసరి నర్సయ్య కుటుంబానికి భారతీయ జనతా పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీ ధర్మపురి అరవింద్ తో పాటు భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ రఘు సుఖేందర్ గౌడ్ భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్ ఇందూరి తిరుమల వాసు భారతీయ జనతా పార్టీ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు


# సిపిఐ శతజయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించండి.!

**కమ్యూనిస్టులదే భవిష్యత్తు..స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి**
**– సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు**



వరంగల్ వెస్ట్, నవంబర్ 02(వుదయం విలేకరి) : సిపిఐ ఆవిర్భవించి వందేళ్ళు పూర్తి కావస్తున్న సందర్భంగా పార్టీ శతజయంతి ఉత్సవాలను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు కోరారు. శుక్రవారం రోజున భారత కమ్యూనిస్టు పార్టీ వరంగల్ జిల్లా కౌన్సిల్ సమావేశం దామెర కృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ భారత కమ్యూనిస్ట పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా దేశంలో గ్రామ, గ్రామాన, వాడవాడలా ఘనంగా నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వంద సంవత్సరాల ఘన చరిత్ర గలగిన పార్టీ దేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఒక్కటే అన్నారు. దేశంలో వంద సంవత్సరాల నుండి ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని పేద ప్రజల కోసం పోరాడుతుందన్నారు. పెట్టుబడిదారీలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు చేపట్టిన పార్టీ సిపిఐ మాత్రమే నని అన్నారు. రానున్న రోజులు కమ్యూనిస్టులదే భవిష్యత్తు అన్నారు. వెనిజులా, శ్రీలంకలో మాదిరిగా భారతదేశంలో కమ్యూనిస్టులు అధికారంలోకి రావడం తధ్యమని చెప్పారు.
దేశంలో జమిలి ఎన్నికల మాట వినిపిస్తుందని, ఇది కేవలం పెట్టుబడిదారుల కోసమే ప్రధాని మోడీ జమిలి ఎన్నికలు తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాడన్నారు. కానీ దేశంలో ఇది సాధ్యం కాదు అన్నారు. రాష్ట్రాల హక్కులను హరించడానికి దేశంలో బిజెపి పార్టీ ఒకటే ఉండాలని ఎంత ప్రయత్నం చేసినా రానున్న రోజుల్లో బిజెపికి ప్రజలు బుద్ధి చెపుతారని అన్నారు. మొన్న జరిగిన ఎన్నికల్లో బిజెపికి కొంత బుద్ధి చెప్పారని, రానున్న కాలంలో తగిన బుద్ధి చెపుతారని, హర్యానా ఎన్నికల్లో కేవలం 0.5 శాతం ఓట్లతోనే బిజెపి అధికారంలోకి వచ్చిందని, అది బిజెపి గెలుపు కాదని అన్నారు . రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేసి ప్రజల కోసం పని చేయాలని అన్నారు.
రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సత్తా చాటాలని కార్యకర్తల్లో జోష్ నింపారు. ప్రజల కోసం పనిచేసే కమ్యూనిస్టుల వైపు ప్రజలు ఉన్నారని, స్థానిక సంస్థల్లో సిపిఐ అభ్యర్థులకు అవకాశం ఇచ్చేందుకు ప్రజలు చూస్తున్నారన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శిమేకల రవి, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పంజాల రమేష్,జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ కె బాష్, పనస ప్రసాద్, దండు లక్ష్మణ్ బుస్సా రవీందర్, గుండే బద్రి,తోట చంద్రకళ, వీరగోని శంకరయ్య తల్లాపెల్లి రాహెల,కందిక చెన్నకేశవులు,గన్నారపు రమేష్, సంఘీ ఎలేందర్. జన్ను రవి కందిక చెన్నకేశవులు గోవర్ధన చారి ఆరెల్లి రవి. జాన్ పాల్. పరికరాల రమేష్ మహమ్మద్ ఖాసిం ఓర్స్ రాజు అక్బర్ పాష. తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీల సంస్కృతి సంప్రదాయలను అందరూ గౌరవించాలి



బెల్లంపల్లి, ,నవంబర్02(వుదయం ప్రతినిధి): కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆదివాసీల సంస్కృతి సంప్రదాయలను గౌరవిస్తూ వారి సంక్షేమానికి కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షుడు సూరం రవీందర్ రెడ్డి అన్నారు. శనివారం తాండూర్ మండలంలోని నర్సాపూర్ గ్రామపంచాయతీ రాముగూడెంలో దండారి ముగింపు కార్యక్రమంలో గుస్సాడి నృత్యంలో మాజీ జెడ్పిటిసి సాలిగామ బాణయ్య, తహశీల్దార్ ఇమ్రాన్ ఖాన్ పఠాన్, ఎంపిడిఓ శ్రీనివాస్ తో కలిసి గుస్సాడి నృత్యంలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ అడవులు అంతరించిపోకుండా ఆదివాసీలు కాపాడుతుండడం, అటవీ ఫలాలతో జీవనోపాధిని పెంపొందించుకోవడం అభినందనీయమని అన్నారు. ఆదివాసీ గిరిజనుల విద్య, సంక్షేమం, అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని అన్నారు.కార్యక్రమంలో పీఆర్ ఏఈ విష్ణు, మాజీ ఉపసర్పంచ్ మడవి పరపతిరావు, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పుట్ట శ్రీనివాస్, పెద్ద బోయిన మల్లేష్, ఇందూరి సత్యనారాయణ, మడావి పర్వత్రావు, అమృత రావు, తిరుపతి, భగవంతు రావు, గిరిజన నాయకులు పాల్గొన్నారు.